క్లుప్తంగా

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

రామకుప్పం: ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఫెయిల్ అవడంతో మండలంలోని సింగసముద్రానికి చెందిన విద్యార్థిని శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని తిరుపతిలోని ఓ కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతోంది. శుక్రవారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ కావడంతో మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కుప్పం పీఈఎస్ ఆస్పత్రి తరలించారు. విద్యార్థిని పరిస్థితి నిలకడగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు



పెద్దపంజాణి: మండలంలోని కొళత్తూరు గ్రామంలో శుక్రవారం ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఎస్ఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా గ్రామాల్లో ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

తాగునీటి సమస్యలపై దృష్టి

బైరెడ్డిపల్లి: మండలంలో తాగునీటి సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని చిత్తూరు మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్షించారు. వర్షాభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, బోరు మోటార్లు మరమ్మతులకు గురైతే ఎప్పటికప్పుడు వాటిని రిపేరు చేయించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామానికి వేసిన బోర్లలో నీరు రాకుంటే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలన్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ

సమీక్ష అనంతరం ఆయన స్థానిక మోడల్ స్కూల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీటి వసతి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఆరా తీశారు. ఎంపీడీఓ రాజేష్, మండల విస్తరణ అధికారి రాజేంద్ర బాలాజీ, పంచాయతీ కార్యదర్శులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

పలమనేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విద్యాలయ కేంద్రం, స్థానిక పొలిటికల్ సైన్సు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ షణ్ముగం మాట్లాడారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ కో–ఆర్డినేటర్ వాసు, అధ్యాపకులు రుక్మిణి పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

- ఎమ్మెల్యే వెంకటేగౌడ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించుకోవడానికి అందరూ సమష్టి కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండలంలోని ఓ కళ్యాణ మండపంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ, జగనన్న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి బడుగు, బలహీన వర్గాలు, మహిళాభ్యున్నతి కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, వాటి ఫలితంగా రాష్ట్ర పురోభివృద్ధి గురించి ఇంటింటా ప్రజలకు చాటిచెప్పాలన్నారు. ప్రత్యేకించి గత టీడీపీ ప్రభుత్వంతో పోల్చితే ఎన్నిరెట్లు మిన్నగా చేశామో వివరించాలన్నారు. ఎన్నికల ముందు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని, అందుకే ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా ఓట్లను అడుగుతున్నామన్నారు. టీడీపీకి చెప్పుకునేందుకు ఇవేవీ లేక పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. సింగిల్‌గా పోటీ చేసే దమ్మూ, ధైర్యం లేక జనసేన, బీజేపీతో జతకట్టి, కూటమిగా వచ్చిందని, ప్రజలు ఈ కూటమిని చిత్తుగా ఓడించేలా చూడాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేలా చూడడమే లక్ష్యంగా సాగాలని దిశానిర్దేశం చేశారు. ఎన్ని పార్టీల ఏకమై వచ్చినా గెలిచే మాత్రం వైఎస్సార్‌సీపీదే అని ధీమా వ్యక్తం చేశారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

మండలంలోని యాలకల్లు పంచాయతీ నుంచి అక్బర్, ప్రసాద్ తమ కుటుంబ సభ్యులు, అనుచరులు ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మా ఆయనను గెలిపించరూ!



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న పావనీగౌడ

- వైఎస్సార్ సీపీని ఆశీర్వదించండి
- మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి



వెంకటేగౌడను గెలిపించాలని కరపత్ర ప్రచారంతో అభ్యర్థిస్తున్న పావనీ గౌడ

వి.కోట: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అంది న్యాయం జరుగుతుందని, రానున్న ఎన్నికల్లో తన భర్తతో ఎమ్మెల్యే వెంకటేగౌడతో పాటు వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని సతీమణి పావనీగౌడ అభ్యర్థించారు. శుక్రవారం ఆమె మండలంలోని గోనుమాకలపల్లె పంచాయతీలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఎన్నికల ప్రచారం చేశారు. తొలుత మర్రిమాకులపల్లెలో బాటగంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు.ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి తన భర్త, ఎమ్మెల్యే వెంకటేగౌడను మరోసారి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్ల పాలనలో ఎన్నోసార్లు గ్రామాలకు వచ్చి, ప్రజా సమస్యలు తెలుసుకుని తన భర్త పరిష్కరించారని గుర్తు చేశారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా తన భర్తలా ప్రజలను కలిసిన దాఖలాలు లేవని గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ నాయకులు కేవలం ఎన్నికల సమయంలోనే ప్రజల ముందు ప్రత్యక్షమవుతారనేది అందరికీ తెలిసిందేనన్నారు.

టీడీపీ యువత వైఎస్సార్‌సీపీలో చేరిక

మర్రిమాకులపల్లెకు చెందిన టీడీపీ యువత పావనీగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి పావనీగౌడ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అనిల్, భూపతి కుటుంబ సభ్యులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు దంపతులు, సర్పంచ్ జ్యోతి, వైస్ సర్పంచ్ అప్పిరెడ్డి, పంచాయితీ కన్వీనర్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ సంపూర్ణమ్మ, నాయకులు చిదంబరం, మురళి, శ్రీనివాసులు, అశోక్, మురుగేష్, బాలక్రిష్ణ, హరినాథ్, ఉదయ్, క్రిష్ణ, హేమంత్, దేవా, అమ్రిష్, సురేష్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దపులి గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ



పెద్దపులి గంగమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



(ఇన్‌సెట్‌లో) అమ్మవారు

పలమనేరు: మండలంలోని మొరంలో నూతనంగా నిర్మించిన పెద్దపులి గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద శివకోటి, అష్టబంధన ప్రతిష్ఠ, గోపుర కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ మండలంలోని నాయకులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయ నిర్వాహకులు మొరం రమేష్, సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోష్, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, సర్పంచులు జగన్‌మోహన్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర పాల్గొన్నారు.

ఉత్తమ సర్వేయర్‌గా ఆంజనేయులు



జేసీ శ్రీనివాసులు నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న సర్వేయర్ ఆంజనేయులు

పెద్దపంజాణి: జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా మండలానికి చెందిన మండల సర్వేయర్ ఆంజనేయులును ఉత్తమ సర్వేయర్‌గా శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే అమ్మరాజుపల్లె సచివాలయం సర్వేయర్ లోకేష్ కూడా ప్రశంసాపత్రం అందుకున్నారు. రైతులకు ఉత్తమ సేవలు అందించడంతో పాటు భూ సర్వే చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని జేసీ అభినందించినట్టు వారు చెప్పారు.

కుప్పంలోనూ వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తాం



సలార్లపల్లెలో ప్రచారం చేస్తున్న నాయకులు

కుప్పం రూరల్: రాబోవు ఎన్నికల్లో కుప్పంలోనూ వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ మండల కన్వీనర్ హెచ్ఎం మురుగేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని జరుగు, సలార్లపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి మాట్లాడారు. కుప్పంలో 35 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ చేస్తున్న మోసాన్ని జనం గుర్తించారని, ఇక కుప్పంలో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. టౌన్‌బ్యాంకు చైర్మన్ భాగ్యరాజ్, సర్పంచులు ఝాన్సీ, మల్లిక, నాయకులు శీను, తిమ్మరాయన్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశం



ఇంటర్‌స్టేట్ కో–ఆర్డినేషన్ మీటింగ్‌లో అధికారులు

పలమనేరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పలమనేరులో ఇంటర్ స్టేట్ కో–ఆర్డినేషన్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. సెబ్ అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీధర్ రావు, కోలారు ఎక్సైజ్ డీవైఎస్పీ మహేష్ స్థానిక సెబ్ అధికారులు సమావేశమయ్యారు. ఏపీలోకి కర్ణాటక నుంచి అక్రమ మద్యం రాకుండా చర్యలు తీసుకోవాలని సమష్టిగా నిర్ణయించారు. కార్యక్రమంలో పలమనేరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు పాల్గొన్నారు.

విరూపాక్షి మారెమ్మకు పూజలు

పుంగనూరు: స్థానిక బస్టాండులోని శ్రీవిరూపాక్షి మారెమ్మకు శుక్రవారం రాహుకాల పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు. అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి నేతిదీపాలు వెలిగించారు. చల్లముద్ద నైవేద్యంతో మొక్కులు చెల్లించారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించేందుకు ‘సిద్ధం’



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

పలమనేరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలింపించేందుకు తామంతా సిద్ధమని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ జన్మదిన వేడుకలను నిర్వహించి వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహ్లాద, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్‌రెడ్డి, రాజేష్, శ్యామ్, హేమంత్, జగ్గా, క్రిష్ణారెడ్డి, విశ్వనాథ రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు, అలాగే వీ.కోట మండల కేంద్రంలోనూ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రచారాస్త్రాలు : ఎంపీపీ



బైరెడ్డిపల్లి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, పార్టీలకతీతంగా అర్హులదరికి చేర్చిన సంక్షేమ పథకాల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప పిలుపునిచ్చారు. బైరెడ్డిపల్లెలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలంలోని బేలుపల్లెలో శనివారం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రధానంగా చాటిచెప్పాలన్నారు. ఎన్నికల ప్రచారంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ చాటిన ‘విద్యా కుసుమాలు’

సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు



పుంగనూరు : మోడల్‌స్కూల్‌లో ప్రథమ సంవత్సరంలో ప్రతిభ చాటిన విద్యార్థులు



పుంగనూరు మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం ప్రతిభ చాటిన విద్యార్థులు

రొంపిచెర్లలో గురుకుల విద్యార్థులు



లక్ష్మీసోని | దీపిక | స్రవంతి

వి.భారతి | శ్రీలక్ష్మి | కీర్తి

సదుం: ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులు



దీనచారుశీల | గాయత్రి

పుంగనూరు: ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ పరీక్షల ఫలితాలలో అడవినాథునికుంటలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు ముందజలో నిలిచారు. ఎంపీసీ విభాగంలో పి.శ్రావణి 901, టి.ఎం.స్వప్న 861, బైపీసీలో యోగేశ్వరి 931, నందిని 917, కవిత 917, బి.పల్లవి 912 మార్కులు సాధించారు. ఎంఈసీలో జీవన్ 773 మార్కులు, భరత్ 900, బిందు మాధవి 895 మార్కులు సాధించారు. తొలి సంవత్సరంలో ఓంప్రకాష్ 421, యుక్తికారాజు 416, షాహినా తబుస్సం 438 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రమ తెలిపారు. అలాగే ఎంసీవీ కళాశాలలో ఎస్.ఎం.ఫాతిమా ఎంపీసీలో 969, మధుమిత 935, బైపీసీలో అమీన్‌కౌసర్ 863, రషీకాబతూల్ 848, సీఈసీలో అఫ్సనా 965, టి.నిర్మల 958 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య తెలిపారు. అలాగే శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో వినోద్‌కుమార్ 951 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు.

రొంపిచెర్లలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

రొంపిచెర్ల: ఇంటర్ మీడియెట్ పరీక్ష ఫలితాలలో రొంపిచెర్ల కస్తూర్బా గురుకుల ఇంటర్ మీడియెట్ విద్యార్థులు ప్రతిభ కనబరచారని ఎస్‌వో సుజాత తెలిపారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసిన 24 మందీ ఉతీర్ణులయ్యారని ఆమె చెప్పారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాలలో 26 మందికి 24 మంది పాస్ అయ్యారని చెప్పారు. మొదటి సంవత్సరం సీఈసీలో వై.దీపిక 500కు 455 మార్కులు, బి.స్రవంతి 500కు450, వి. భారతి 500కు 444 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వి.కీర్తి 1000కి 861, జె.శ్రీలక్ష్మి 831, పి.నాగలక్ష్మి 819 మార్కులు సాధించారని తెలిపారు. మండలంలో ఇంటర్ పరీక్ష ఫలితాలలో పాతకురవపల్లెకు చెందిన లక్ష్మీసోని 100కి 980 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎస్‌వో, అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్‌లో 84శాతం ఉత్తీర్ణత

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండలం కొత్తపేట నందవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 77మందికి 62 మంది, అలాగే మొదటి సంవత్సరం 88 మందికి 55 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో సాయి ప్రియ 942మార్కులతో, మొదటి సంవత్సరంలో 400 మార్కులతో చందన ప్రథమస్థానాల్లో నిలిచారని ప్రిన్సిపల్ తులసీరాం తెలిపారు.

ఇంటర్‌లో 44 శాతం ఉత్తీర్ణత

సదుం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 44 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపల్ వెంకటనాథరెడ్డి తెలిపారు. 48 మంది పరీక్షకు హాజరుకాగా, 21 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ప్రథమ సంవత్సరంలో 52 మందికి 16 మంది (31 శాతం) పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో దీనచారుశీల (బైపీసీ) 745 మార్కులు, ఫస్ట్ ఇయర్‌లో గాయత్రి (ఎంపీసీ) 360 మార్కులతో ప్రథమ స్థానాల్లో నిలిచారని చెప్పారు.

కుప్పం నియోజకవర్గం

కుప్పం రూరల్: ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కుప్పం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజు, చైర్‌పర్సన్ శాంత తెలిపారు. ఫస్టియర్ ఫలితాల్లో ఎంపీసీలో గగన 464/470, బైపీసీలో అక్షిత 433/440, ఎంఈసీలో అనుతెంద్రల్ 448/500, సీఈసీలో విజయ్ 463/500 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో చరన్‌తేజ్, సురేఖ 971/1000, బైపీసీలో నవ్య 978/1000, ఎంఈసీలో ఆయూష్ పవార్ 943/1000, సీఈసీలో ధనుంజయ 940/1000 మార్కులు పొందినట్లు వివరించారు. విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

ఐఆర్‌ఎం విద్యార్థుల ప్రతిభ

కుప్పం: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం ఐఆర్‌ఎం కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు చైర్మన్ దయానిధి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంఈసీ గ్రూపులో పూజా 980, ఎంపీసీలో హాసిని రావు 980, బైపీసీలో వినోద్ 944, సీఈసీలో భవ్య 929 మార్కులు, మొదటి సంవత్సరంలో బైపీసీలో మేఘన 392 మార్కులు సాధించారని చెప్పారు. చైర్మన్ వారిని అభినందించారు.



కుప్పం: ప్రతిభ కనబరచిన ఐఆర్‌ఎం విద్యార్థులతో చైర్మన్ దయానిధి

వృత్తి విద్యా కళాశాల విద్యార్థులు ప్రతిభ

కుప్పం: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం ప్రభుత్వ వృత్తి విద్యా కళాశాలలో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో ఓఏ గ్రూపు విద్యార్థిని సుస్మిత 489 మార్కులు, లలితారాణి 487, ద్వితీయ సంవత్సరం ఎంఎల్‌టీ గ్రూపులో నస్రీన్ 979, ధనుశ్రీ 977 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ జ్యోతీశ్వరన్, అధ్యాపకులు జగదీష్‌బాబు వారిని అభినందించారు.



కుప్పం: వృత్తి విద్య విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపక బృందం

కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

రామకుప్పం: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో జయంతి 470 మార్కులకు గానూ 435, నాని 432, జసింధ 429 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచారు. అలాగే ఎంపీసీ గ్రూపులో 1000 మార్కులకు గాను హేమలత 926, నందిని 918, హరిణి 895 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ అమరావతి తెలిపారు. అలాగే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జూనియర్ ఇంటర్ విద్యార్థులు 61 శాతం, సీనియర్ ఇంటర్ విద్యార్థులు 75.44శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ రాజేంద్ర తెలిపారు.



ఏ హిమలత 926/1000 | వి నందిని 918/1000 | హరిణి 895/1000

రామకుప్పం: ఉత్తమ ప్రతిభ కనబరచిన కస్తూర్బా విద్యార్థినులు

పలమనేరు నియోజకవర్గం

ఇంటర్ ఫలితాల్లో ‘మధు, శ్రీవాణి’ విజయ దుందుభి



పలమనేరు: విజయం సాధించిన మధు, శ్రీవాణి విద్యార్థులతో అధ్యాపకులు, నిర్వాహకులు

పలమనేరు : పట్టణానికి చెందిన మధు, శ్రీవాణి కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించినట్టు కళాశాల కరస్పాండెంట్ బాలసుందరం రెడ్డి తెలిపారు. ఎంపీసీ గ్రూపులో చేతన 470 మార్కులకు 465, బైపీసీలో రోషిణి, జయశ్రీ 440 గానూ 434, సీఈసీలో ఫిజా అంజూమ్ 500 మార్కులకు 486, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో గంగ, వర్షిత 1000 మార్కులకు 982, బైపీసీలో అఫ్రా 980, సీఈసీలో హుస్నాహలీమా 956 మార్కులు సాధించారు. కళాశాలల విద్యార్థుల్లో 400 మార్కులకు పైగా 70మంది, 900 మార్కులకు పైగా 55మంది సాధించారని చెప్పారు. వీరిని, పిల్లల తల్లిదండ్రులను కళాశాల అధ్యాపక బృందాన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు క్రిష్ణమూర్తి రెడ్డి, శ్రీవాణి అభినందించారు.

మదర్ థెరిసా విద్యార్థుల విజయకేతనం





గంగవరం: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని ‘మదర్ థెరిసా’ కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో సాయిబృంద(470), బైపీసీలో ధనలక్ష్మి(433), సీఈసీలో హనియాఫాతిమా(481), ఎంఈసీలో గౌసియాభాను(486) మార్కులు సాధించి కళాశాలతో పాటు టౌన్ టాపర్లుగా నిలిచారన్నారు. వారిని కరస్పాండెంట్‌తో పాటు చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

నలంద విద్యార్థుల విజయం

వి.కోట: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో స్థానిక నలంద కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారని కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. నయనతార 429 మార్కులు, జలజాక్షి 405, నిఖిత 390, రక్షిత 380, పావని 375 మార్కులు సాధించినట్లు చెప్పారు. వారిని కరస్పాండెంట్, అధ్యాపకులు అభినందించారు.



వి.కోట: ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న అధ్యాపకులు

‘వాణి’ విద్యార్థుల విజయకేతనం



వి.కోట: ఉత్తమ ఫలితాలు సాధించిన వాణి విద్యార్థులు

వి.కోట: స్థానిక వాణి కళాశాల ఇంటర్ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులైనట్టు కళాశాల కరస్పాండెంట్ బాలగురునాథ్ (మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్) తెలిపారు. ఎంపీసీలో కుమార్‌రెడ్డి 965/1000, కావ్య 955/1000, బైపీసీలో అక్షయ 956/1000, సోనియా 925/1000, మసీరా సుల్తాన్ 422/440, సీఈసీ గ్రూపులో శివశంకర్ 456/500, సలీహా అజూవ్ 420/440 మార్కులు సాధించినట్లు ఆయన వివరించారు. విద్యార్థులను కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

మోడల్ స్కూల్ విజయకేతనం



ఉదయ్‌కుమార్ | మధునిష | కిశోర్

బైరెడ్డిపల్లి: మండలంలోని మోడల్‌స్కూల్ విద్యార్థి విజయకేతనం ఎగురవేశారు. మొదటి సంవత్సరం పలితాల్లో 70 శాతం, ద్వితియ సంవత్సరంలో 51 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే అగస్త్య జూనియర్ కళాశాలలో ఉదయ్‌కుమార్ 462/470(ఎంపీసీ) మధునిష 428/440 అత్యధిక మార్కులు సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అనిత అభినందించారు.